ప్రజల మాట ప్రగతి బాట

మల్కాజిగిరి నియోజకవర్గం

# అన్ని రంగాల్లో 'మల్కాజిగిరి'ని అభివృద్ధి చేస్తాం

- బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి
- మల్కాజిగిరి, అల్వాల్ సర్కిళ్లలో జోరుగా ప్రచారం..
- బీఆర్ఎస్‌లో చేరిన పలువురు నేతలు



మల్కాజిగిరి డివిజన్‌లో పలువురు నేతలకు గులాబీ కండువాకప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, నవంబర్ 18: మల్కాజిగిరి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామని బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మల్కాజిగిరి, అల్వాల్ సర్కిళ్లలో ఆయన పాదయాత్ర చేపట్టి.. ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్‌లతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అల్వాల్ సర్కిల్ టీడీపీ నాయకులు సురేశ్, రాములు, ధన్‌రాజు, వెంకటేష్, అంజిరెడ్డిలకు గులాబీ కండువాకప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి కేటీఆర్ చొరవతో ఆనంద్‌బాగ్ రైల్వే గేటు వద్ద ఆర్‌యూబీ, ఉత్తంనగర్ వద్ద ఉన్న ఆర్‌యూబీని విస్తరించామని అన్నా రు. గత మూడు దశాబ్దాలుగా సమస్యగా ఉన్న మౌలాలి కమాన్ విస్తరణ పూర్తి చేశామని అన్నారు. ఇంటింటికి నల్లా కనెక్షన్‌లు, నిరంతరం విద్యుత్ సరఫరా. సంక్షేమ పథకాల ఫలాలు అందరికీ అందేలా కృషి చేస్తామని అన్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు నెలనెలా పెన్షన్‌లు అందజేస్తున్నామని, విడతలవారీగా రూ.5వేల పెన్షన్‌లు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మర్రి మమతా రెడ్డి, కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, ఆకుల నర్సింగరావు, సర్కిల్ అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, అమీనుద్దీన్, జేఏసీ వెంకన్న, అనిల్‌కిశోర్, పుదారి రాజేష్‌కన్న, నేమూరి శ్రీధర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నిర్మలారెడ్డి, వీణ, అమృత తదితరులు పాల్గొన్నారు.



పలువురిని బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



అల్వాల్‌లో బీఆర్ఎస్‌లో చేరిన పలువురు నేతలతో ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్



వెంకటాపురం డివిజన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి



అల్వాల్ సర్కిల్‌లో ఇంటింటికి ప్రచారం చేస్తున్న మర్రి మమతారెడ్డి



యాప్రాల్‌లో కారుగుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, నేతలు

## బీఆర్ఎస్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి

### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు..

### నేరేడ్‌మెట్‌లో జోరుగా ప్రచారం

నేరేడ్‌మెట్, నవంబర్ 18: మల్కాజిగిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగుతున్నది. ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్‌తో పాటు స్థానిక కార్పొరేటర్, నాయకులు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ.. కారుగుర్తుకు ఓటువేసి బీఆర్ఎస్ అభ్యర్థిని మర్రి రాజశేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. యాప్రాల్‌లోని ప్రతి కాలనీలో ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేయాలని మ్యానిఫెస్టోలను పంచుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చినతరువాత ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, భవిష్యత్‌లో మరింత అభివృద్ధి చేసేందుకు బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు. ప్రజా సమస్యలను విస్మరించి ప్రజలను మోసం చేసే పార్టీలను గెలిపించవద్దని అన్నారు. హ్యాట్రిక్ విజయం అనంతరం అధికారంలో రాగానే దశల వారీగా సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి మర్రిని గెలిపిస్తే భవిష్యత్‌లో మర్ని అభివృద్ధి పనులు చేస్తామని తెలిపారు. అంతేకాకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నా రన్నారు. ప్రచారంలో ఏ కాలనీ, ఏ డివిజన్ వెళ్లినా భారీ స్పందన వస్తుందన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని, సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమన్నారు.



గడప గడపకు మ్యానిఫెస్టోలను పంచుతూ ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , నాయకులు

## అల్వాల్‌లో ఇంటింటికి ప్రచారం..



అల్వాల్ డివిజన్‌లో ఇంటింటికి ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి

అల్వాల్, నవంబర్ 18: ఇంటింటికి ప్రచారానికి మంచి స్పందన ఉందని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం ఎంఈఎస్ కాలనీ, రంగదామనగర్, కిష్టమ్మ ఎన్‌క్లేవ్ కాలనీలలో కార్పొరేటర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. సంక్షేమ ఫలాలు అందరికి అందజేస్తామని అన్నారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాకాల రవీందర్, సూర్యప్రకాష్ రెడ్డి, శ్రీనివాస్, ప్రేమ్‌కుమార్, చంద్రశేఖర్, లోకేష్, సుధాకర్‌రెడ్డి, రాధా, శిరీష, వీణ, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.





గౌతంనగర్ డివిజన్‌లోని మిర్యాలగూడ, బ్యాంక్‌కాలనీ, రాజానగర్, రాజా శ్రీనివాస్‌నగర్, తదితర ప్రాంతాల్లో శనివారం స్థానిక కార్పొరేటర్ మేకల సునీతా రాముయాదవ్ బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. **– నేరేడ్‌మెట్, నవంబర్ 18**



బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లో ఇంటింటికి ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు, నేతలు

## కొడుకు గెలుపుకోసం తండ్రి ప్రచారం..

నేరేడ్‌మెట్, నవంబర్ 18: మల్కాజిగిరి నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి గెలుపుకోసం తండ్రి మర్రి లక్ష్మారెడ్డి ఇంటింటికి తిరుగుతూ కారుగుర్తు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్నారు. అందులో భాగంగా శనివారం ఆర్కేపురంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బోనగిరి సురేశ్ యాదవ్‌తో కలిసి ఆయన మ్యానిఫెస్టోలను పంచుతూ ప్రచారం చేశారు. ఈసందర్భంగా మర్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి రోజు ప్రతి ఏరియాలో ప్రచారం చేస్తున్నానని, ఓటర్లనుంచి అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డికి మంచి స్పందన వస్తుందని అన్నారు. బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ రత్నం తనయుడు రమేశ్, మోహిణిదేవి, మోహర్‌బాబు, వీరస్వామి యాదవ్, రాహుల్, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆర్కేపురంలో మ్యానిఫెస్టోలను పంచుతూ ప్రచారం చేస్తున్న మర్రి లక్ష్మారెడ్డి, బోనగిరి సురేశ్ యాదవ్